పత్రికాప్రకటన                                                                 కాకినాడ, 12.10.2018

**కాకినాడ జిజిహెచ్‌లో ప్రారంభ మైన శిశు ఆధార్ ప్రోజెక్ట్**

అపుడే పుట్టిన నవజాత శిశువు నుండి 5 ఏళ్లలోపు పిల్లలకు వెంటనే ఉచితంగా ఆధార్ నమోదు చేసేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన శిశు ఆధార్ ప్రోజెక్ట్‌ను శుక్రవారం మద్యాహ్నం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెడికల్ రిజిష్ట్రేషన్ విభాగంలో ఇన్‌చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో జన్మించిన పిల్లలకు వెంటనే జనన ధృపత్రాన్ని జారీ చేసే ప్రక్రియ ఇప్పటికే అమలౌతోందని, అలాగే వారికి ఆధార్ నమోదు చేసి పంపేందుకు క్రొత్తగా శిశు ఆధార్ ప్రోజెక్ట్‌ను శుక్రవారం నుండి అమలులోకి తెచ్చామన్నారు. శిశు ఆధార్ ప్రోజెక్ట్ ద్వారా పిల్లల బర్త్ రిజిష్ట్రేషన్ నెంబరు లేదా బర్త్ అప్లికేషన్ నెంబరు, తండ్రి లేదా తల్లి ఆధార్ నెంబరు సమాచారంతో వారికి ఆధార్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా పుట్టిన బిడ్డ వెంటనే భారత నివాసిగా నమోదు కావడం పాటు, పౌరుడుగా ఎదిగే జీవన ప్రస్తానంలో విద్య, ఉద్యోగం ప్రభుత్వం కల్పించే సంక్షేమాల పొందేందుకు విశిష్ట గుర్తింపు పొంది ఈ ప్రక్రియ తల్లిదండ్రులకు మరింత వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.యం.రాఘవేంద్రరావు, సిఎస్ఆర్ఎంఒ సత్య సుశీల, ఎంఆర్ విభాగ అధికారి జయం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)